# నైట్ వాకర్

మధుబాబు



# నైట్ వాకర్

(షాడో స్పై ఎడ్వంచర్)

రచన:

మధుబాబు

---

© Author

© Madhu Baabu

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# నైట్ వాకర్

ఎడమ చేతికి వున్న రిస్ట్‌వాచ్ రాత్రి ఎనిమిది గంటలు అయినట్లు సూచించటంతో, చాయ్ గ్లాసును క్రింద పెట్టి మెల్లిగా లేచి నిలబడ్డాడు షాడో.

"ఎవరో స్నేహితుడి కోసం వెయిట్ చేస్తున్నానన్నారు గద సాబ్.... వెళ్ళిపోతున్నారా?" వెంటనే ప్రశ్నించాడు హోటల్ యజమాని.

గ్లాసు మీద గ్లాసుగా సాయంత్రం నాలుగు గంటల నుంచీ చాయ్ తాగుతూ కాలక్షేపం చేస్తున్నాడు షాడో. స్నేహితుడి కోసం ఎదురుచూస్తున్నట్లు రోడ్డు వైపు తల తిప్పి కూర్చున్నాడు గాని, అతని చూపులు మాత్రం రోడ్డుకు అవతలి ప్రక్కన వున్న డిఫెన్స్ రీసెర్చి లేబరేటరీ మీద వున్నాయి.

వెలుగు వున్నంత వరకూ ఎవరో ఒకరు వచ్చి పోతూ వున్నారు ఆ బిల్డింగ్ కాంప్లెక్స్‌లోకి.... చీకటి పడిన తరువాత కొద్దిగా తగ్గింది రద్దీ.... ఏడు గంటలు దాటిన తర్వాత అది పూర్తిగా ఆగిపోయింది.

"స్నేహితులు ఎప్పుడూ చేసే పనే ఇది భాయీసాబ్. అవసరం కోసం రెండు వందలు అప్పు అడిగాను.... వెయిట్ చేస్తూ వుండు తీసుకొచ్చి యిస్తానన్నాడు... చీకటి పడకముందే రావాల్సిన మనిషి ఇంతవరకూ రాలేదంటే అర్థం ఏమై వుంటుందో ఆలోచించు...." తాగిన టీలకు డబ్బు చెల్లిస్తూ అన్నాడు షాడో.

ఆ మాటలకు తల వూపటం అయితే వూపాడు గాని, ముష్టి రెండు వందల రూపాయల కోసం అంతసేపు వెయిట్ చేసే మనిషిలా కనిపించటం లేదు షాడో అతని కళ్ళకు.

ఆ విషయాన్ని బయట పెట్టలేదతను.

"రాత్రి పన్నెండు గంటలదాకా తెరిచే వుంటుంది నా హోటల్.... మీ కోసం ఎవరైనా వస్తే కూర్చోబెట్టి వుంచుతాను... ఒక గంట ఆగి రండి..."ఏదో తెలియని అభిమానంతో కౌంటర్ వెనుక నుంచి లేచి గుమ్మం దాకా సాగనంపుతూ అన్నాడు.

పాంటు జేబులో నుంచి పనామాను తీసి వెలిగించుకుంటూ రోడ్డు మీదికి వచ్చాడు షాడో.... అటూ ఇటూ చూసి ఎడమచేతి వైపుకు మెల్లిగా నడక మొదలు పెట్టాడు.

పాతిక ఎకరాల చదరపు స్థలంలో కట్టబడి వుంది రీసెర్చి కాంప్లెక్స్.... చుట్టూ ఆరు అడుగుల ఎత్తున వైర్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.... ప్రతి పావుగంటకూ మెయిన్ గేట్ దగ్గర్నుంచి బయలుదేరుతున్నారు నలుగురు సెంట్రీలు. వైర్ ఫెన్సింగ్ వెంబడే తాపీగా అడుగులు వేస్తూ కాంప్లెక్స్ ఏరియానంతా రౌండ్స్ కొట్టి తిరిగి వస్తున్నారు.

"రోడ్డు మీది జనమంతా ఇళ్ళకు వెళ్ళిపోయారు... పాంటుజేబుల్లో చేతులు పెట్టుకొని జెండా స్తంభంగా కనిపిస్తోంది మీరొక్కరే...." ఉన్నట్లుండి ఒక చీకటి మలుపులో నుంచి ఆ మాటలు వినవచ్చేసరికి ఉలిక్కిపడి, చిన్నగా నవ్వేశాడు షాడో.

తననెవరూ పర్టిక్యులర్‌గా గమనించటం లేదని నిశ్చయం కాగానే నాలుగు అంగల్లో ఆ మలుపులోకి పోయి, ఒక గోడను ఆనుకొని నిలబడ్డాడు.

తన పోలీస్ యూనిఫాంని తీసేసి, సివిల్ డ్రస్‌తో వచ్చి, అక్కడ అతని కోసం వెయిట్ చేస్తున్నాడు ఇన్‌స్పెక్టర్ సాహూల్.

షాడో తనను సమీపించగానే అప్రయత్నంగా శెల్యూట్ చేయబోయి, అతి ప్రయత్నం మీద నిగ్రహించుకున్నాడు.

"ఏమయింది సాహూల్? నేను అడిగినవి తీసుకొచ్చావా?" పనామాను క్రిందపడేసి బూటు కాలితో నలుపుతూ ప్రశ్నించాడు షాడో.

అక్కడికి పాతిక అడుగుల దూరంలో వున్న ఒక పీపల్ వృక్షం క్రింద స్టాండ్ వేసి వుంచాడు సాహూల్ తన మోటార్ బైక్‌ని. గబగబా దాని దగ్గిరికి పోయి ఒక పెద్ద కాన్వాస్ సంచిని తీసుకొచ్చి అతనికి యిచ్చాడు.

తను ధరించి వున్న దుస్తుల్ని వదిలేశాడు షాడో. ఆ సంచిలోని బట్టల్ని వేసుకొని పాంటు బెల్టును సవరించుకున్నాడు.

"అడిషనల్ యస్.పి. ధరించే దుస్తులు యివి.... ఆ కేడర్ సరిపోతుందా మీరు చేయబోయే పనికి??" అతని భుజాల మీది స్టార్స్‌ని కరెక్ట్ చేస్తూ అడిగాడు సాహూల్.

వదిలేసిన దుస్తుల్లో నుంచి సిగరెట్ పాకెట్‌ని తీసి, ఇంకో సిగరెట్ వెలిగించుకుంటూ తల వూపాడు షాడో.

మరోసారి మోటార్ బైక్ దగ్గిరికి పోయి ఈసారి కొన్ని కాగితాల్ని తీసుకువచ్చాడు సాహూల్.

"మా డి.ఐ.జి. గారి సంతకాన్ని ఇమిటేట్ చేయటం చాలా కష్టం అయింది. ఎందుకైనా మంచిదని కొంచెం జాగ్రత్త గా వుండండి...." అని జాగ్రత్త చెపుతూ వాటిని షాడో షర్టు పాకెట్‌లో పెట్టాడు.

అంతకు పది నిమిషాల ముందు వరకూ రెండొందల రూపాయల అప్పుకోసం వెయిట్ చేస్తున్న సగటు మనిషి వేషంలో నుంచి క్షణంలో ఎ.యస్.పి. రాంక్‌కి చేరుకున్నాడు షాడో.

సిగరెట్‌ని పెదవుల చివర్ల బంధించి పాంటు జేబుల్లో చేతులు పెట్టుకుంటూ డిఫెన్స్ లేబరేటరీ మెయిన్ గేటు దగ్గరికి పోయాడు.

"హాల్ట్ దేర్... హాల్ట్..." ఖంగుమంటున్న కంఠంతో హెచ్చరిస్తూ ఒక్క గంతులో అతని ముందుకు వచ్చాడు గేటు బయట సెంట్రీ బాక్స్‌లో నిలబడి వున్న సెక్యూరిటీ గార్డు ఒకతను.

పెదవుల మధ్య వున్న సిగరెట్‌ని తీయకుండానే ఠీవిగా నిలబడి కనుబొమ్మలు ఎగురవేశాడు షాడో.

అతని భుజాల మీది స్టార్స్‌ని చూడగానే తనకు తెలియకుండానే అటెంక్షన్‌లోకి వచ్చాడు సెక్యూరిటీ గార్డు.

"రీసెర్చి కాంప్లెక్స్‌లో వున్న నెంబర్ త్రీ బ్లాకును ఒకసారి చెక్ చేయమని ఆర్డర్స్... గేటును ఓపెన్ చేయించు...." కంఠం నిండా పోలీసు హుందాతనాన్ని నింపుకుంటూ అన్నాడు షాడో. అంటూనే సాహూల్ యిచ్చిన కాగితాల్ని ఎడమ చేత్తో బయటికి తీసి అతని ముందు వూపాడు.

అతని రాంక్‌ని గ్రహించి వినయంగా నిలబడినా, అతని మాటల్ని వెంటనే ఆచరణలో పెట్టలేదా గార్డు. ఆ కాగితాల్ని సెంట్రీబాక్స్ దగ్గిరికి తీసుకుపోయి, అక్కడి లైటు వెలుగులో జాగ్రత్తగా పరిశీలించాడు.

"క్షమించాలి సార్... నెంబర్ త్రీ బ్లాకు వ్యవహారం ఇక్కడి పోలీసు అధికారుల చేతుల్లో నుంచి స్పెషల్ బ్రాంచి వారి చేతుల్లోకి వెళ్ళిపోయింది. తాను పర్సనల్‌గా చెపితే తప్ప ఎవరినీ అటుకేసి పోనీయ వద్దని ఆర్డర్స్ పాస్ చేశారు స్పెషల్ బ్రాంచి డైరెక్టర్..." కాగితాల్ని మడిచి షాడో చేతికి యిస్తూ అన్నాడతను.

"నాన్సెన్స్... నేను ఎవరినని అనుకుంటున్నావ్? ఈ కలకత్తా నగరంలో పనిచేసే ఆర్డినరీ ఆఫీసర్‌ని అనుకుంటున్నావా? ఇక్కడి వ్యవహారం ఏమిటో తెలుసుకోవటానికి ప్రత్యేకంగా నియమించబడ్డ ఎడిషనల్ స్పెషల్ ఆఫీసర్ని... ఈ కాయితాల్ని సరిగ్గా చూశావా?" కనుబొమల్ని ముడివేసి చూస్తూ గయ్‌మని లేచాడు షాడో.

అదిరిపడి రెండు అడుగులు వెనక్కి వేశాడు ఆ గార్డు.

"అయామ్ సారీ సర్... హడావుడిగా చూడటం వల్ల మేటర్ని సరిగా అర్థం చేసుకోలేక పోయాను... క్షమించాలి..." అంటూ గేట్ల దగ్గిరికి పోయి ఒక ప్రక్కగా అమర్చి వున్న చిన్న ద్వారాన్ని ఓపెన్ చేశాడు.

"మీ స్పెషల్ బ్రాంచి డైరక్టర్‌ని వెంట బెట్టుకొని డి.ఐ.జి. గారు వస్తానని అన్నారు ఇంకో అరగంటలో... రాగానే త్రీ బ్లాకు దగ్గిరికి పంపించు..." అతన్ని హెచ్చరిస్తూ ఆ ద్వారంలోనుంచి లోపలికి పోయి తేలికగా నిట్టూర్చాడు షాడో.

తను వూహించినట్లే ఎయిర్ టైట్ ఏర్పాట్లు చేశారు స్పెషల్ బ్రాంచి వాళ్ళు.... అదృష్టం బాగుండబట్టి తన కేకలకు బెదిరిపోయి దారిని వదిలాడు ఆ గార్డు... అక్కడికి రెండు వందల గజాల దూరంలో వుంది మరొక చెక్‌పోస్ట్... అక్కడి పరిస్థితి ఎలా వుంటుందో??

ఊహించని విధంగా అతన్ని వదిలి దూరంగా వెళ్ళి పోయిందతని అదృష్టదేవత రెండో చెక్‌పోస్ట్ దగ్గిర.

"క్షమించాలి సర్... ఇక్కడి వ్యవహారంలో డి.ఐ.జి. గారికి సంబంధం లేదని మాతో అన్నారు స్పెషల్ బ్రాంచి డిటెక్టివ్స్... మాటల ప్రకారం చూస్తే ఈ కాగితాలకు

విలువ లేదు గదా!" గుర్రుగా చూస్తున్న షాడో చూపులకు బెదిరిపోకుండా అన్నాడతను.

"సంబంధంలేని మనిషి కాగితాల మీద సంతకం ఎందుకు పెట్టాడో కనుక్కో మిస్టర్... ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేసుకో..." తన భయాలను తనలోనే దాచుకుంటూ కమాండ్ చేశాడు షాడో.

రెండు క్షణాలు తటపటాయించి కాగితాలతో సహా చిన్న చెక్కల కట్టడంలోకి పోయాడా గార్డు. అక్కడ వున్న టేబిల్ మీది టెలీఫోన్ అందుకున్నాడు.

రిసీవర్‌ని ఎత్తి డి.ఐ.జి.కి రింగ్ చేస్తే తన బండారంఅక్కడికక్కడే బయట పడిపోతుందని షాడోకి తెలుసు... బయట పడిపోవటమే కాదు, ఫోర్జరీ కాగితాలతో పగటి వేషం వేసినందుకు అరెస్ట్ అయి, కటకటాల వెనక్కి కూడా పోవాల్సిన ఖర్మ పడుతుంది.

చివరికంటా కాలిన సిగరెట్‌ని అవతలికి విసిరేస్తూ రెండు అంగల్లో కట్టడంలోకి వెళ్లాడతను....

అప్పుడే డి.ఐ.జి. ఆఫీసు నెంబర్‌లో ఆఖరి డిజిట్‌ని డయల్ చేయబోతున్నాడు ఆ గార్డు. సడన్‌గా లోపలికి వచ్చిన షాడోని గమనించి వెనక్కి తిరగబోయాడు.

కంటికి కనిపించనంత వేగంగా కదిలాయి షాడో చేతులు... ఎడమ చేయి టెలీఫోన్ రిసీవర్‌ని పట్టుకుంది... కుడిచేయి అతని మెడను చుట్టుకుంది...

"మోసం... మోసం... దగా...." అని అరుస్తూ రిసీవర్‌ని వదిలి, పాంటు బెల్టుకు వ్రేలాడుతున్న రివాల్వర్ మీద చేయి వేయబోయాడతను.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=669**

*** * ***

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**